News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :350 | ఖమ్మం | శుక్రవారం జనవరి 30, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## అశ్రునయనాలతో అజిత్ పవార్
# అంత్యక్రియలు

- విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన అజిత్ పవార్
- బారామతిలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- పెద్ద ఎత్తున హాజరైన ఎన్సీపీ కార్యకర్తలు
- నివాళి అర్పించిన నారా లోకేశ్

### హాజరైనవారిలో ఫడణవీస్, శరద్ పవార్, నారా లోకేశ్






# కేసీఆర్‌కు సిట్ పిలుపు




- ఫోన్ ట్యాపింగ్ కేసులో నేడు 3 గంటలకు విచారణకు రావాలని సూచన
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా గడువు కోరిన మాజీ సీఎం
- ఎర్రవల్లిలోని తన నివాసంలోనే విచారించాలని విజ్ఞప్తి
- సమయమిచ్చేందుకు సిట్ సుముఖత.. నేడు రెండో నోటీస్..?

సంచలనం సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద నోటీస్ జారీ చేసింది. దీనిపై కేసీఆర్

- మిగతా 2లో



## ఖర్గే, రాహుల్‌తో శశిథరూర్ భేటీ

- రాహుల్ గాంధీ, ఖర్గేలతో సమావేశమైన శశిథరూర్
- కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్న థరూర్
- ఈ ఉదయం రాహుల్, ఖర్గేలతో థరూర్ భేటీ
- అరగంట పాటు కొనసాగిన సమావేశం

- మిగతా 2లో



## మేడారం జాతరలో మహాఘట్టం..
# గద్దెపైకి సమ్మక్క తల్లి

### గద్దెపై కొలువుదీరిన సమ్మక్క
### నిండు జాతరతో మేడారం జనసంద్రం

- మేడారంలో మొక్కులు చెల్లించుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం
- మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను సందర్శించిన కేంద్ర మంత్రులు
- గద్దెలపై నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న ఓరం, కిషన్ రెడ్డి
- గిరిజనుల మహా కుంభమేళా ఈ జాతర అని అభివర్ణించిన జువల్ ఓరం
- రూ.890 కోట్లతో సమ్మక్క-సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు
- గిరిజన అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడి

- మిగతా 2లో



మహా జాతరలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. గురువారం మేడారం సమీపంలోని చిలకలగుట్టపై కుంకుమ భరిణె రూపంలో కొలువైన సమ్మక్క తల్లిని ఆదివాసీ పూజారులు పవిత్ర గద్దెపైకి తీసుకొచ్చి కొలువుదీర్చారు. అమ్మ రాకతో మేడారానికి నిండు జాతర కళ వచ్చింది.



## ఇది విచారణ కాదు... ప్రతీకారం

- కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం కక్ష సాధింపేనన్న కేటీఆర్
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ చర్యలని ఆరోపణ
- చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారని వ్యాఖ్య
- బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరపలేరని హెచ్చరిక
- కాంగ్రెస్ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామని ప్రకటన

- మిగతా 2లో






## ప్రపంచ ఆశాకిరణం
# భారత్

### ఈయూతో ఒప్పందం మహత్తరం
### మన తయారీదారులకు మరిన్ని అవకాశాలు : మోదీ

దిల్లీ: ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతున్న భారతదేశం ఇప్పుడు ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా, ఆకర్షణ కేంద్రంగా మారుతోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్యం, జనసంఖ్య

- మిగతా 2లో

## 'మేడిగడ్డ'లో అత్యంత
# తీవ్ర లోపాలు

- దేశంలోని ప్రమాదకర మూడు డ్యాంలలో అదీ ఒకటి
- ముందస్తు భద్రత.. పునరావాస చర్యలకు ఎన్డీఎస్ఏ సూచనలు
- పార్లమెంట్‌లో జలశక్తి సహాయ మంత్రి చౌధరి వెల్లడి

కాళేశ్వరం ఎత్తిపోతలలోని మేడిగడ్డ(లక్ష్మి) బ్యారేజీలో అత్యంత తీవ్ర లోపాలున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా మూడు డ్యాంలు ప్రమాదకరస్థితిలో ఉండగా.. మొదటి స్థానంలో మేడిగడ్డ.., తర్వాతి స్థానాల్లో ఉత్తర్ ప్రదేశ్‌లోని లోయర్ ఖజూరీ డ్యాం,

- మిగతా 2లో




## సర్వేలు, గెలుపు అవకాశాల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక

### పోటీ తీవ్రంగా ఉన్నచోట చివరి నిమిషంలో బీ ఫాంలు
### మున్సిపోల్స్ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నిర్ణయం

మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలు, గెలుపు అవకాశాల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్టు తెలిసింది. పోటీ తీవ్రంగా ఉన్నచోట నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత బరిలో ఉన్నవారిలో విజయావకాశాలు

- మిగతా 2లో






## అమెరికా, చైనాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

### భారత్ ను హెచ్చరించిన ఎకనామిక్ సర్వే

న్యూ దిల్లీ, జనవరి 29: కేంద్ర 2026 - 27 బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1 వ తేదీన

- మిగతా 2లో

# అశ్రునయనాలతో అజిత్ పవార్ అంత్యక్రియలు

బారామతి: విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య గురువారం జరిగాయి. బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కుటుంబసభ్యులు, కేంద్రమంత్రులు- అమిత్ షా, నితిన్ గడ్కరీ, మురళీధర్ మోహోల్, భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం ఉదయం అజిత్ పవార్ పార్థివదేహాన్ని బారామతిలోని అహల్యాదేవి ఆసుపత్రి నుంచి ఆయన స్వగ్రామం కాటేవాడికి, అక్కడి నుంచి జేడీ మాడ్గుల్కర్ ఆడిటోరియానికి తరలించారు. అక్కడి నుంచి విద్యా ప్రతిష్ఠాన్ మైదానం వరకు అంతిమయాత్ర సాగింది. అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలమంది తరలిరావడంతో పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన పైలట్ కెప్టెన్ సుమిత్ కపూర్‌కు, కోపైలట్ శాంభవి పాఠక్‌కు దిల్లీలో వేర్వేరుచోట్ల అంత్యక్రియలు పూర్తిచేశారు. ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీకి ముంబయిలో, అజిత్ పవార్ వ్యక్తిగత భద్రతా అధికారి విధిప్ జాధవ్‌కు మహారాష్ట్రలోని సతారా జిల్లాలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

### బ్లాక్‌బాక్స్ దొరికింది.. వేగంగా దర్యాప్తు చేస్తాం -కేంద్రం

దిల్లీ: బారామతిలో కూలిపోయిన విమానంలోని బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది. దుర్ఘటనపై దర్యాప్తును వేగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పౌర విమానయాన శాఖ గురువారం ఒక ట్వీట్ చేసింది. ఘోర విమాన ప్రమాదాన్ని చివరి క్షణంలో పైలట్లు గుర్తించారు. ప్రమాదాన్ని గమనించి విస్మయం చెందినట్లు పైలట్ మాటలు రికార్డయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారి వెల్లడించారు.

# మేడారం జాతరలో మహాఘట్టం.. గద్దెపైకి సమ్మక్క తల్లి

సమ్మక్క ఆగమన ప్రక్రియ గురువారం తెల్లవారుజాము నుంచే మొదలైంది. తొలుత పూజారుల కుటుంబాలకు చెందిన మహిళలు వచ్చి సమ్మక్క గద్దెను అలంకరించి వెళ్లారు. మేడారం పడమర దిక్కులోని జెండా గుట్ట నుంచి పచ్చి వెదురుకర్ర రూపంలో ఉండే వనదేవతను తీసుకొచ్చి సమ్మక్క గద్దెపై ప్రతిష్ఠించారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రధాన పూజారులు సిద్దబోయిన జగ్గారావు, మునీందర్, వడ్డెలు కొక్కెర కృష్ణయ్య బృందం చిలకల గుట్టపైకి చేరుకున్నారు. అక్కడ అమ్మవారిని అలంకరించి వారికి సంప్రదాయ పూజలు కొనసాగించారు. అనంతరం అమ్మవారి ప్రతిరూపమైన కుంకుమ భరిణెను తీసుకొని రాత్రి 10 గంటల సమయంలో గద్దెపై కొలువుదీర్చారు. అనంతరం భక్తులు అధికసంఖ్యలో చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**చిలకలగుట్ట పైనుంచి సమ్మక్కను తీసుకొస్తున్న పూజారులు**

అమ్మవారిని తీసుకొస్తుండగా చిలకలగుట్ట నుంచి గద్దెల ప్రాంగణం వరకు దారికి ఇరువైపులా భక్తులు పెద్ద సంఖ్యలో చేరి 'తల్లీ సమ్మక్క.. సల్లంగ చూడమ్మ' అంటూ జయజయధ్వానాలు చేశారు. మహిళలు, ఆడపడుచులు అందమైన ముగ్గులు వేసి అమ్మకు ఘన స్వాగతం పలికారు. జాతరకు సంక్రాంతి పండగ తరలివచ్చిందా అన్నట్టు దారంతా రంగవల్లులతో ముస్తాబు చేశారు. వందలాది మంది భక్తులు డోలు, డప్పు చప్పుళ్లకు లయబద్ధంగా నృత్యాలు చేశారు. కళాకారులు ఆదివాసీ సంప్రదాయ కొమ్ముబూర సంగీతంతో అందరిలో ఉత్సాహం నింపుతూ... భక్తి పారవశ్యంలో ఓలలాడారు.

**గాలిలోకి కాల్పులతో గౌరవ వందనం**

చిలుకల గుట్ట నుంచి సమ్మక్కను కిందికి తీసుకొచ్చే ఘట్టం అత్యంత ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారికి స్వాగతం పలికేందుకు మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కలెక్టర్ దివాకర తదితరులు అక్కడికి చేరుకున్నారు. పూజారులు చిలకలగుట్ట దిగుతుండగానే అమ్మవారి రాకకు గౌరవసూచకంగా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఏకే 47తో గాలిలోకి ఆనంద పారవశ్యంతో కాల్పులు జరిపారు. ఇదేరీతిలో చిలకలగుట్ట గేటు వద్ద కూడా పోలీసులు, భక్తుల జయజయధ్వానాల మధ్య రెండోసారి కాల్పులతో హోరెత్తించారు.

**జంపన్న వాగులో, ఒడ్డున పుణ్యస్నానాలు క్యూలైన్లలో రెండు గంటల సమయం...**

జాతర జనసంద్రంగా మారడంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది ఐపీఎస్ అధికారులు రద్దీ నియంత్రణ విధుల్లో పాల్గొన్నారు. తల్లుల దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులకు కనీసం రెండు గంటల సమయం పట్టింది. మరోవైపు జంపన్నవాగు వద్ద లక్షల సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించుకొన్నారు. ఈ నేపథ్యంలో మేడారం మొత్తం గుడారాల మయమైంది.

**నేడు గవర్నర్ రాక**

శుక్రవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ... మేడారంలో తల్లులను దర్శించుకోనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నుంచే మేడారంలో ప్రముఖుల సందడి మొదలైంది. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పలువురు ఉన్నతాధికారులు తల్లులను దర్శించుకొని ఎత్తుబంగారం సమర్పించుకున్నారు.

# కేసీఆర్‌కు సిట్ పిలుపు

- మొదటి పేజి తరువాయి

వెంటనే స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కోరారు. ఇందుకు సిట్ సుముఖత వ్యక్తం చేసింది. శుక్రవారం రెండో విడత నోటీస్ ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిపై న్యాయసలహా పొందిన అనంతరం సిట్ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

**నందినగర్‌లో కేసీఆర్ ఇంటికి వెళ్లి...**

ఫోన్ అక్రమ ట్యాపింగ్‌పై పంజాగుట్ట ఠాణాలో 2024 మార్చి 10న క్రైమ్ నంబర్ 243/2024తో నమోదైన కేసులో విచారణ నిమిత్తం గురువారం సిట్ కేసీఆర్‌కు నోటీస్ జారీ చేసింది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు రావాలని కేసు దర్యాప్తు అధికారి పి.వెంకటగిరి సూచించారు. 65 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్న రీత్యా తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు స్వచ్ఛందంగా హాజరు కావాలనుకుంటే రావొచ్చని సూచించారు. వీల్లేని పక్షంలో హైదరాబాద్ నగర కమిషనరేట్ పరిధిలో మరేదైనా ప్రదేశంలో విచారణ కోరవచ్చని పేర్కొన్నారు. దర్యాప్తు బృందంతో ఆ ప్రదేశానికి వచ్చి విచారిస్తామని స్పష్టం చేశారు. నోటీస్ ప్రతిని సిట్ అధికారి మధ్యాహ్నం బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి తీసుకెళ్లారు. ఆయన అక్కడ అందుబాటులో లేకపోవడంతో ఇంట్లో ఉన్న సిబ్బందికి అందించారు. కేసీఆర్‌కు నోటీస్‌లు జారీ చేస్తున్నారని.. ఇందులో భాగంగానే సిట్ బృందం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లిందంటూ తొలుత విస్తృత ప్రచారం జరిగింది. అయితే సిట్ అధికారులు మాత్రం నందినగర్‌లోని కేసీఆర్ ఇంటికి వెళ్లి నోటీస్ అందజేశారు.

**ప్రశ్నావళి సిద్ధం!**

కేసీఆర్‌ను విచారించేందుకు సిట్ ఇప్పటికే ప్రశ్నావళిని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు రిటైరయ్యాక.. పునర్నియామకానికి సంబంధించిన నోట్‌ఫైల్ ఆధారంగా ఆయన్ని ప్రశ్నించే అవకాశం కనిపిస్తోంది. పునర్నియామకంతోపాటు ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనిరీతిలో విశ్రాంత అధికారిని ఇంటెలిజెన్స్ విభాగానికి ఓఎస్డీగా నియమించడంలోనే ఫోన్ అక్రమ ట్యాపింగ్‌కు తెర లేపాలనే కుట్ర ఉందని సిట్ భావిస్తోంది. ఈ అవసరం ఎవరికుంది అని తేల్చడం ద్వారా కేసుకు తార్కిక

ముగింపు ఇవ్వొచ్చనేది సిట్ భావనగా కనిపిస్తోంది. ఇప్పటికే కేసీఆర్ మాజీ ఓఎస్డీ రాజశేఖర్‌రెడ్డితోపాటు అప్పటి సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్.. తదితర ఉన్నతాధికారుల వాంగ్మూలాలను నమోదు చేసింది. మావోయిస్టులతో సంబంధం లేని వందల మంది ఫోన్లపై అక్రమంగా నిఘా ఉంచాల్సిన అవసరం ఎందుకొచ్చిందని.. ప్రభాకర్‌రావును ప్రధానంగా విచారించింది. పలు దఫాలుగా విచారించినా తొలుత ఆయన నుంచి సంతృప్తికర సమాధానాలు రాలేదని తెలిసింది. గత నెలలో రెండు వారాలపాటు కస్టోడియల్ విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టింది. ఈ కేసులోని నిందితుల నుంచి ఇప్పటికే సేకరించిన వాంగ్మూలాలను కేసీఆర్ ముందుంచి వివరాలు రాబట్టనున్నట్లు సమాచారం. నిందితుడు రాధాకిషన్‌రావు విచారణ క్రమంలో 'పెద్దాయన' నుంచి ఆదేశాలు వచ్చేవని గతంలో వాంగ్మూలమిచ్చారు. మరోవైపు తాజాగా మాజీ ఎంపీ సంతోష్‌రావు విచారణకు హాజరయ్యారు. వాటన్నింటి ఆధారంగా కేసీఆర్‌ను ప్రశ్నించనున్నట్లు సమాచారం. 20న హరీశ్‌రావు.. 23న కేటీఆర్.. 27న సంతోష్‌రావు.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ)లో ఆధారాల ధ్వంసంపై తొలుత ప్రారంభమైన దర్యాప్తు తర్వాతి కాలంలో ఫోన్ అక్రమ ట్యాపింగ్ కోణం వైపు మళ్లింది. ఈ క్రమంలోనే పోలీస్ అధికారుల్లో తొలుత ప్రణీత్‌రావుతో మొదలైన అరెస్టుల పర్వం రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నల వరకు వెళ్లింది. కేసు నమోదైన సమయంలోనే నాటకీయ పరిణామాల మధ్య ఎస్ఐబీ మాజీ సీవోవో ప్రభాకర్‌రావు, న్యూస్‌ఛానల్ నిర్వాహకుడు శ్రవణ్‌రావు అమెరికా వెళ్లిపోయారు. దాంతో అప్పట్లో దర్యాప్తు పెద్దగా ముందుకు సాగలేదు. వారు తిరిగి వచ్చాక వేగం పెరిగింది. ప్రభాకర్‌రావును పలు విడతలుగా విచారించి సిట్ కీలక సమాచారం రాబట్టింది. ఆ తర్వాతే పరిణామాలు వేగంగా మారిపోయాయి. భారాస కీలక నేతల విచారణ ప్రక్రియ ఊపందుకొంది. ఈనెల 20న హరీశ్‌రావు.. 23న కేటీఆర్.. 27న సంతోష్‌రావులను సిట్ విచారించి వాంగ్మూలాలు నమోదు చేసింది. తాజాగా కేసీఆర్‌ను పిలవడం ఆసక్తికర చర్చకు దారితీసింది.

**దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తా..**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు శుక్రవారమే ముగుస్తున్నాయని.. ఆ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున మరో తేదీలో విచారించాలని సిట్ ఇచ్చిన నోటీస్‌పై కేసీఆర్ బదులిచ్చారు. విచారణ నిమిత్తం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని తన ఇంటికే రావాలని కోరారు. సమాధానంలో 160 సీఆర్పీసీ గురించి ప్రస్తావించారు. సాక్షిగా ఎవరినైనా విచారించేందుకు ఈ సెక్షన్ కింద దర్యాప్తు అధికారికి ఉన్న అధికారాల గురించి పేర్కొన్నారు. ఈ సెక్షన్ ప్రకారం 65 ఏళ్లకు పైబడి వయసున్న వ్యక్తి విచారణ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని.. ఆ వ్యక్తి నివాసానికే వెళ్లి విచారించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అలాగే 160 సీఆర్పీసీ నిబంధనల ప్రకారం అలాంటి వ్యక్తిని విచారించేందుకు ఎలాంటి పరిధి నిర్ణయించలేదని పేర్కొన్నారు. ఇకపై ఎలాంటి నోటీసులు పంపినా ఎర్రవల్లి చిరునామాకే పంపాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రధాన ప్రతిపక్ష నేతగా, దేశ పౌరుడిగా తాను దర్యాప్తునకు పూర్తి స్థాయిలో సహకరిస్తానని స్పష్టం చేశారు.

# అమెరికా, చైనాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ది ఎకనామిక్ సర్వే 2025 - 26 భారత్ ను హెచ్చరించింది. అమెరికా, చైనాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వస్తువులు, సేవల విషయంలో అమెరికా, చైనా లపై ఆధారపడటం మంచిది కాదని స్పష్టం చేసింది. మరీ ముఖ్యంగా టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐ, ట్రేడ్ కంట్రోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, లేదంటే అమెరికా, చైనా దేశాల మధ్య భారత్ క్రాస్ ఫైర్ అవ్వక తప్పదని అంది. ది ఎకనామిక్ సర్వే ప్రకారం ప్రపంచ రాజకీయాల్లో చైనా, అమెరికా దేశాల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. చైనాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని అమెరికా, అమెరికా ను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని చైనా పావులు కదుపుతున్నాయి. అమెరికా ఆధిపత్యం సాగిస్తున్న రంగాల పై చైనా దృష్టి సారించింది. అమెరికా కూడా అదే పని చేస్తోంది. ఒకే విధమైన ఆలోచనలు ఉన్న దేశాలను కలుపుకొని సెక్యూర్ ఏఐ ఎకోసిస్టమ్‌ను తయారు చేయాలని అమెరికా చూస్తోంది. సాధారణంగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, క్రిటికల్ ఏపీఐలు, సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో ఆధిపత్యం కొనసాగిస్తున్న దేశాలే ప్రపంచ రాజకీయాల్లో పవర్ ను కలిగి ఉంటాయి. భారత్ ఈ రెండు దేశాల పై ఆధారపడటం తగ్గించాలి. వస్తువులు లేదా సేవల విషయంలో ప్రత్యామ్నాయం లేని దేశంగా తప్పకుండా ఎదగాల్సిన అవసరం ఏంతైనా ఉంది. అలా చేయకపోతే ప్రపంచ రాజకీయాల్లో భారత్ పట్టు కోల్పోతుంది. అమెరికా, చైనాల మధ్య జరిగే గొడవల వల్ల భారత్ ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. చైనా గనుక దిగుమతుల పై ఆంక్షలు విధించినా లేదా ధరల్ని పెంచినా దాని ప్రభావం భారత తయారీ రంగం పై తీవ్రంగా ఉంటుంది. అలాగే అమెరికా పాలసీలను కఠినతరం చేస్తే దాని ప్రభావం భారత సర్వీస్ సెక్టార్ పై తీవ్రంగా ఉంటుందని వెల్లడించింది.

# ప్రపంచ ఆశాకిరణం భారత్

-మొదటిపేజీ తరువాయి

పరంగా మనకున్న బలం ప్రపంచానికి గొప్ప ఆశాభావాన్ని కలిగిస్తోందని చెప్పారు. ఐరోపా సమాఖ్య (ఈయూ)తో ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బృహత్తరమైనదని, దేశంలోని తయారీదారులకు దీనిద్వారా మరిన్ని అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. వీటిని వారు అందిపుచ్చుకుని సామర్థ్యాన్ని పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆనవాయితీ ప్రకారం గురువారం పార్లమెంటు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "పారిశ్రామిక దిగ్గజాలు, తయారీదారులు ఎలాంటి ఉదాసీనతకు తావులేకుండా ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి సారించాలి. ఈయూలోని 27 దేశాల్లో మనం అత్యుత్తమ నాణ్యతతో ఉత్పత్తుల్ని విక్రయించి లాభాలతోపాటు అక్కడివారి మనసుల్లో చోటు దక్కించుకునేందుకు అవకాశం ఉంది. అది దశాబ్దాలపాటు మన బంధాలపై సానుకూల ప్రభావం చూపిస్తుంది. దేశం పేరుతో పాటు ఉత్పత్తి పేరు గర్వకారణంగా నిలుస్తుంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై మనదేశం వేగంగా దూసుకుపోతోంది. సంస్కరణల ఆవిష్కరణలో ఎంపీలు సానుకూలంగా తమవంతు కృషి చేస్తున్నారు. వారికి నా కృతజ్ఞతలు.

**రిఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్**

ప్రజల జీవితాల్లోకి వెళ్లాలన్నదే ప్రభుత్వ ఆలోచన. సంస్కరించడం (రిఫార్మ్), పనిచేయడం (పెర్ఫార్మ్), మార్పు తీసుకురావడం (ట్రాన్స్‌ఫార్మ్)లో ప్రభుత్వ అసలు గుర్తింపు ఉంది. దీర్ఘకాల సమస్యల్ని వదిలించుకుంటూ శాశ్వత పరిష్కారాల కోసం పనిచేస్తున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

**గొప్పలు ఆయనకు అలవాటే -కాంగ్రెస్**

ప్రతిసారీ పార్లమెంటు సమావేశాల సమయంలో గొప్పలు చెప్పుకోవడం మోదీకి అలవాటేనని, తాజా మాటలూ దానిలో భాగమేనని కాంగ్రెస్ విమర్శించింది. జాతీయ అంశాల్లో విపక్ష అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఆయన ఎన్నడూ అఖిలపక్ష సమావేశానికి అధ్యక్షత వహించరని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాంరమేశ్ వ్యాఖ్యానించారు.

# ఖర్గే, రాహుల్‌తో శశిథరూర్ భేటీ

దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీలతో పార్టీ సీనియర్ నేత, తిరువనం తపురం ఎంపీ శశిథరూర్ గురువారం భేటీ అయ్యారు. థరూర్ తీరు, పార్టీ నాయకత్వంపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కొంత వివాదాన్ని రేకెత్తిస్తుండటం, త్వరలో కేరళ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. పార్లమెంటు భవనంలోని ఖర్గే ఛాంబర్లో గంటసేపు ఇది కొనసాగింది. "మా ఇద్దరు నేతలతో ఎంతో సానుకూలంగా, సంతృప్తికరంగా చర్చ జరిగింది. అంతా బాగుంది. మేమంతా ఒక్కటే. మా అభిప్రాయాలు ఒక్కటే. ఇంతకంటే ఏం చెప్పగలను?" అని థరూర్ విలేకరులతో అన్నారు. కేరళ సీఎం అభ్యర్థిగా ఎవరు ఉంటారనేది చర్చించారా అని ప్రశ్నించగా అది తనకెన్నడూ ఒక అంశమే కాదన్నారు.

## 'మేడిగడ్డ'లో అత్యంత తీవ్ర లోపాలు

- మొదటి పేజి తరువాయి

ఝార్ఖండ్‌లోని బొకారో బ్యారేజీలు ఉన్నాయని పేర్కొంది. డ్యాం రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్(డ్రిప్) కార్యక్రమం అమలుపై గురువారం పార్లమెంట్‌లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర జలశక్తిశాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి సమాధానమిచ్చారు. జాతీయ ఆనకట్టల భద్రతా పర్యవేక్షణ సంస్థ(ఎన్డీఎస్ఏ) రూపొందించిన స్పెసిఫైడ్ డ్యామ్స్ జాతీయ రిజిస్టర్(ఎన్ఆర్ఎస్‌డీ) 2025లో 50 ఏళ్లు దాటిన 1681 డ్యాంలను నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో చేపట్టిన అధ్యయనానికి సంబంధించిన వివరాలు, రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న డ్రిప్ నిధుల కేటాయింపు, వ్యయానికి సంబంధించిన వివరాలను మంత్రి వెల్లడించారు.

**మేడిగడ్డ రక్షణకు సూచనలు**

2025 వర్షాకాలానికి ముందు, తరువాత చేపట్టిన తనిఖీల తరువాత దేశవ్యాప్తంగా మూడు బ్యారేజీలు ప్రమాదం అంచున ఉన్న జాబితాలో(కేటగిరీ-1) ఉన్నాయి. వీటి విషయంలో తక్షణ భద్రతాచర్యలు, నష్టనివారణ, రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇదే కేటగిరీలో ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరిపై నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పరిరక్షణకు ఎన్డీఎస్ఏ పలు సూచనలు చేసింది. ఈ బ్యారేజీ పియర్స్ 2023 అక్టోబరులో కుంగాయి. తెలంగాణ ప్రభుత్వ వినతి మేరకు ఎన్డీఎస్ఏ ఈ బ్యారేజీ నిర్మాణాలు మరింత దెబ్బతినకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొంది.

**డ్రిప్ రెండో దశలో రాష్ట్రానికి రూ.100 కోట్లు**

దేశంలోని పాత డ్యాంల పరిరక్షణ చర్యలకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. డ్యాం సేఫ్టీ చట్టం 2021ని అనుసరించి కేంద్రం రాష్ట్రాల భాగస్వామ్యంతో ఆనకట్టల భద్రత, నిర్వహణ విషయంలో పలు కార్యక్రమాలు చేపడుతోంది. గతేడాది వర్షాకాలానికి ముందు 6524, తరువాత 6553 డ్యాంలకు సంబంధించి పరిశీలన పూర్తిచేసి రాష్ట్రాలు కేంద్రానికి నివేదిక సమర్పించాయి. ఆ మేరకు డ్యాంలను మూడు విభాగాలుగా విభజించారు. మొదటి కేటగిరీలో అత్యంత తీవ్రమైన లోపాలు ఉన్న వాటి వివరాలు, రెండో కేటగిరీలో భారీ లోపాలున్నవి, మూడో కేటగిరీలో చిన్నచిన్న లోపాలు వాటికి సంబంధించి తీసుకోవాల్సిన పరిరక్షణ చర్యలను పేర్కొంది.

డ్యాంల పరిరక్షణకు డ్రిప్ పథకం కింద కేంద్రం పదేళ్ల వ్యవధితో(2021-2031) కూడిన కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 19 రాష్ట్రాలకు చెందిన 736 డ్యాంల పునరావాసానికి రూ.10,211 కోట్లు వెచ్చిస్తోంది.

డ్రిప్-2 కింద పలు ఆర్థిక సంస్థల సహకారంతో రూ.5,107 కోట్లు విడుదల చేసింది. డ్రిప్-3 కింద రూ.5,104 కోట్ల కేటాయించింది.

డ్రిప్-2 కింద గతేడాది డిసెంబరు నాటికి రాష్ట్రాలు రూ.2029 కోట్లు ఖర్చు చేశాయి. ఇదే పథకంలో తెలంగాణ నీటిపారుదలశాఖకు రూ.100 కోట్లు కేటాయించినట్లు కేంద్రం చూపింది.

# సర్వేలు, గెలుపు అవకాశాల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక

- మొదటి పేజి తరువాయి

మెరుగ్గా ఉన్నవారికి పార్టీ బీ ఫాంలు అందచేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన గాంధీభవన్‌లో మున్సిపల్ ఎన్నికలపై నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్‌కుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పార్టీవర్గాల సమాచారం ప్రకారం.. ఆశావహులు అధికంగా ఉన్నచోట గెలుపు అవకాశాలు ఉన్నవారిని బరిలో నిలిపి, మిగిలిన వారికి పార్టీ, ఇతర పదవుల హామీ ఇచ్చి పోటీ నుంచి తప్పుకొనేలా చూడాలని నాయకులు పేర్కొన్నారు. జగిత్యాలలో సీనియర్ నేత జీవన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ల మధ్య వివాదం కొనసాగుతున్నందున ఆచితూచి వ్యవహరించాలని పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరు అందజేసిన జాబితాలను పరిశీలించి చివరికి అభ్యర్థులను తానే స్వయంగా నిర్ణయిస్తానని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మిగతా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సంబంధించి స్క్రీనింగ్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చారు. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు క్లీన్‌స్వీప్ చేసేలా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

# ఇది విచారణ కాదు... ప్రతీకారం

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విచారణ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేస్తున్న రాజకీయ ప్రతీకార చర్య అని ఆయన అభివర్ణించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్, పాలనా లోపాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం న్యాయాన్ని అపహాస్యం చేయడమేనని, రాజకీయ దురుద్దేశంతోనే ఈ నోటీసులు ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. "చావు నోట్లో తలపెట్టి, సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని దీక్షతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. తన పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ, రైతుబంధు, దళితబంధు వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని చూసుకున్నారు. అలాంటి నాయకుడిపై అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విచారణల పేరుతో వేధించడం దుర్మార్గం" అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ అధినేతపై కాంగ్రెస్ కక్ష కట్టిందని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ

ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, కేవలం నోటీసులు ఇచ్చి, బెదిరింపులకు పాల్పడి తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఆయన కీర్తిని చెరిపేయలేరని హెచ్చరించారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే సహించేది లేదని, ప్రజలే సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఈ కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ అన్యాయ పాలనపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కేటీఆర్ ఉద్ఘాటించారు. చరిత్రను విచారణలతో కాదని, ప్రజల తీర్పుతోనే రాస్తారని ఆయన వ్యాఖ్యానించారు.

# భద్రాచలంలో మొదలైన మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలు...

● క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ పూనెం కృష్ణ, ఎంఈఓ టి. రమ, ఎంపీడీవో శ్రీనివాస్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 29,** భద్రాచలం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీల ఎంపిక ప్రక్రియను మండల విద్యాశాఖ అధికారి తోటమల్ల రమ అధ్యక్షతన భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ పునేం కృష్ణ ప్రారంభించినారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడల్లో స్నేహపూర్వక పోటీలు నిర్వహించినారు .సీఎం కప్పు క్రీడలను యువత సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలు స్నేహ భావాన్ని చెడు వ్యసనాలను దూరంగా ఉంచేందుకు దోహదపడతాయని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , తహశీల్దార్, రాజశ్రీనివాస్ ,వార్డు మెంబర్లు, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ ,వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు యువత పాల్గొన్నారు..

## యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకే యూరియా విక్రయం



**సికే న్యూస్ ప్రతినిధి** ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 29 2026:మండలంలోని రైతులకు యూరియా ఎరువుల విక్రయంపై వ్యవసాయ శాఖ కీలక ప్రకటన చేసింది. నిన్నటి నుండి యూరియా ఎరువులు ప్రభుత్వ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకొని, బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే విక్రయించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

యూరియా పొందాలనుకునే రైతులు తప్పనిసరిగా సంబంధిత యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని, అందులోని స్టేజ్1, స్టేజ్2, స్టేజ్3 ప్రక్రియలను పూర్తిచేసిన అనంతరం యూరియా కట్టలను బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. యాప్‌లో నమోదు లేదా బుకింగ్ లేకుండా వచ్చిన రైతులకు యూరియా సరఫరా చేయబోమని తెలిపారు.

రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే యాప్‌లో నమోదు చేసుకొని బుకింగ్ పూర్తి చేసుకోవాలని సూచించారు. యాప్ డౌన్‌లోడ్, నమోదు విధానం లేదా యూరియా బుకింగ్‌కు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే, తమ తమ గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఈ విధానం ద్వారా ఎరువుల సరఫరాలో పారదర్శకత పెరుగుతుందని, నిజమైన రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ పేర్కొంది.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకండి.



**సీకే న్యూస్ జనవరి 29 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** మత్తు పదార్థాలకు బానిసలు కాకండి అని ధర్మ సార్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కో- ఎడ్యుకేషన్, హనుమకొండ ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజులో భాగంగా ఈరోజు ఉదయం ఎల్కుర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఐదు,ఆరో వార్డులో ఉన్న రామన్నగూడెం లోనిస్కూలు ఆవరణలో చెత్తాచెదారం తీసివేసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంగా చేయడం జరిగింది, ఆ గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న సైడ్ కాలువల్లో ఉన్నటువంటి తీసివేయబడిన చెత్తను ట్రాక్టర్ లో ఎత్తివేయడం జరిగింది. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నుండి కానిస్టేబుల్ శ్రీనివాస్ విచ్చేసి ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటరీ ఉద్దేశించి మాట్లాడుతూ ఎక్కడైనా ఏ సమస్య వచ్చినా 100 డయల్ చేయాలని అది ఏ విధంగా పనిచేస్తుందో ప్రత్యక్షంగా చూపించారు, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్ నడప రాదని, త్రిబుల్ రైడింగ్ చాలా ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా జైలు పాలు కావద్దని, సైబర్ క్రైమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బు మనకు తెలియకుండానే తప్పుడు నెంబర్ల ద్వారా, లింకులు ఓపెన్ చేయడం, అకౌంట్ లో డబ్బులు కట్ అవుతాయని అన్నారు. వేలిముద్రలు ద్వారా పాత నేరస్తుల యొక్క వేలిముద్రలు ఏవిధంగా సెల్లులో ఉంటాయో, కొంతమంది విద్యార్థుల వేలిముద్రలు తీసుకొని ప్రత్యక్షంగా చూపడం జరిగింది. పోలీసువారి సేవలు అనేక రంగాల్లో విస్తరించి ఉన్నయని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజేందర్, ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ మహబూబ్ పాష పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501 నంబర్‌ను సంప్రదించాలి.

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు 2026ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడీఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

ఈ కంట్రోల్ రూమ్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై అధికారుల పరిశీలన లేదు.

● మాజీ సర్పంచ్ ఆరూరు , చెమ్మయ్య.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సక్రమంగా రావడం లేదు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు కారణం తెలియకుండా బిల్లులు ఆపుతున్నారు హౌసింగ్ ఏఈ గారిని అడిగితే సరియైన సమాధానం చెప్పడం లేదు ఉదాహరణకు అరూరు గ్రామంలో పలేపాక అండాలు భర్త చమ్మయ్య ఒక్క బీస్మెట్ బిల్లు ఒక లక్ష మాత్రమే వచ్చింది గోడలు అయిపోయినాయి స్లాబు అయిపోయింది ఇంతవరకు బిల్లు రావడం లేదు ఏఈ గారిని అడిగితే సమాధానం లేదు పై అధికారులను అడిగితే ఏఈ గారికి చెప్పండి అంటున్నారు బ్యాంకు రిపోర్టు అడిగితే ఇచ్చినారు అధికారులారా మీ నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు తేకండి ఇప్పటికైనా అధికారులు పరిశీలన చేసి నిర్మాణం చేసుకునే వారికి సరైన టైంలో బిల్లులు వచ్చే విధంగా చూడాలని అన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేగలఅంజయ్య.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో

మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ లో మున్సిపల్ మేయర్ చైర్మన్లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేగల మాట్లాడినారు. వలిగొండ యాదాద్రి : కాంగ్రెస్ పార్టీ వలిగొండ కార్యాలయం లో సమావేశం లో తెలంగాణా లో మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ చైర్మన్ లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పతకాలు ప్రజల లోకి వెళ్లి అందరికి తెలియ చేయాలి అని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ మీడియాతో అన్నారు.

# నామస్మరణతో మార్మోగిన నాచారం...

భీష్మ ఏకాదశి వేళ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 24 గంటల ఏకనామ భజన




**సికే న్యూస్ ప్రతినిధి** ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 29 2026:భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ఏన్కూర్ మండలంలోని నాచారం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 24 గంటల పాటు నిరంతరంగా ఏకనామ భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ ఏకనామ భజన కార్యక్రమాన్ని నాచారం భజన బృందం ఆధ్వర్యంలో, అభయాంజనేయ భజన బృందం వారి సహకారంతో శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. నామస్మరణతో ఆలయం అంతా మార్మోగగా, వెంకటేశ్వర స్వామి నామజపంతో పరిసర ప్రాంతమంతా భక్తి మయంగా మారింది.

భజన కార్యక్రమం మధ్యలో భజన బృంద సభ్యులు భీష్మ ఏకాదశి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. భీష్ముడు శ్రీకృష్ణ పరమాత్ముని దర్శనం పొందిన ఈ పవిత్ర తిథి భక్తులకు మోక్షప్రదాయినిగా భావించబడుతుందని తెలిపారు. భీష్మ ఏకాదశి రోజున నామస్మరణ, భజనలు చేయడం ద్వారా పుణ్యఫలాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని భజన బృంద సభ్యులు తెలిపారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా ప్రసాద పంపిణీతో కార్యక్రమం శాంతియుతంగా, భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ వార్షిక కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా 7వ రోజు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

గురువారం శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తరశత (108) కలశాభిషేకం, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం లక్ష తులసీ అర్చన, లక్ష్మీ నారాయణ హోమం, శ్రీ మేధా దక్షిణామూర్తి, లక్ష్మీ హయగ్రీవస్వామి హోమం, శ్రీ మేధా దక్షిణామూర్తి, లక్ష్మీ హయగ్రీవస్వామి వారికి విశేష ఆరాధన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. దేవాలయ నిర్వహకులు భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు.

సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీమతి ఏలేశ్వరపు విజయవల్లిగారిచే హరికథా గాన సేవ కార్యక్రమం నిర్వహించబడినది.

# పురుగుల మందు తాగి, యువరైతు మృతి,

**జనవరి 29 (సీ కే న్యూస్) చేగుంట/** చేగుంట మండలం, అప్పుల బాధతో పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన, చెట్ల తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎరుకల రవి, తండ్రి బిక్షపతి, వృత్తి కూలి పని ఒక సంవత్సరం క్రితం తన భార్యతో కలిసి బైకు పైన వెళుతుండగా యాక్సిడెంట్ కాగా ఇద్దరికి గాయాలు అయ్యాయి, ఆస్పత్రి చికిత్స నిమిత్తం సుమారు 5 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయి ఇట్టి అప్పులు ఎలా తీర్చాలని తరచూ బాధపడుతూ ఉండేవాడని తెలిపారు తేదీ 23. 01. 2026 నాడు మధ్యాహ్నం సమయంలో ఏదో తెలియని గడ్డి మందు తాగగా గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం, తేదీ 28.01. 2026 నాడు సాయంత్రం మరణించాడు ఇట్టి విషయంలో మృతుని భార్య పిర్యాదు ఎరుకల యాదమ్మ, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,



## వైరా ఏసిపి సారంగపాణిని సన్మానించిన చింతకాని జర్నలిస్టులు .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఇటీవల వైరా ఏసిపి బాధ్యతలను స్వీకరించిన ఎస్ సారంగపాణి ని బుధవారం ఏసిపి కార్యాలయంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలు మల్లేశ్వరి,సి కె న్యూస్ పిచ్చయ్య , ప్రెస్ మీడియా ఖమ్మం జిల్లా బ్యూరో గండారపు రామారావు గుండ్ల రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు వ్యవస్థ కు పత్రికలు సహాయ సహకారాలు అందిస్తాయని తెలిపారు . పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నందు వల్ల పోలీస్ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగాపని చేస్తుందని వారు కొనియాడారు. అనంతరం సి కె న్యూస్ క్యాలెండర్, మనం క్యాలెండర్ లు ఆవిష్కరించారు.

# కేటీఆర్ నగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

- అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం

**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని కెటీఆర్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.గురువారం ఉప్పల్ డివిజన్లోని కేటీఆర్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి ,మరియు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు.తీసుకువచ్చారు.కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు.కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు కేటీఆర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్ గారు,ఏ ఈ రాజ్ కుమార్ గారు,కేటీఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, నరసింహా ,కాంతారావు
తిక్క రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,సందీప్,భాస్కర్,సల్ల ప్రభాకర్ రెడ్డి,నరసింహ ప్రసాద్ జగన్ పవన్ ఎండి నజీర్ హర్ జనార్ధన్ రెడ్డి రాధమ్మ సత్యమ్మ రేణుక పద్మ శారద శివకుమార్,బాలు,నాగరాజు,కాంతారావు లక్ష్మణ నాగరాజు బక్కయ్య మల్లేశు ఐదారు గౌస్ భాయ్ అయ్యా పవన్ నరసింహ,తదితరులు పాల్గొన్నారు



# సీఎం కప్పు 2026

- విజేతలకు బహుమతులు ప్రదానం
- గెలిచిన వారు పొంగిపోవొద్దు- ఓడిన వారు కృంగిపోవొద్దు
- ఎంపీడీవో శ్రీధర్ రాజు





**తల్లాడ జనవరి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ లోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో తల్లాడ మండల స్థాయి సియం కప్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపీడీవో శ్రీధర్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి అని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. తాహశీల్దార్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, డాన్ బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్, అంబేద్కర్ నగర్ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.ద

# కొండ సురేఖ గారి తో కలిసి సుదర్శనం గారి దశదిన కర్మలో పాల్గొన్న పరమేశ్వర రెడ్డి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీ కి చెందిన సుదర్శన్ గారి దశదిన కర్మలో అడవి పర్యావరణ దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ గారి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మరియు ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు.పాల్గొన్నారు.ఈసందర్భంగా.ఆయనచిత్రపటానికి .పూలు.వేసిఘనంగా.నివాళులర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1592 కేజీల నిషేధిత గంజాయి దహనం



07 కోట్ల 96 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిన దహనం..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 29,**జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజిల నిషేధిత గంజాయిని బుధవారం మరియు గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల తో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది.చీణూలా యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు.కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2వ ఎడిషన్ 2026 క్రీడా పోటీలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**సిఎం కప్ 2వ ఎడిషన్ – చింతకాని మండల స్థాయి ఆటల పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోదుమూరులో నిర్వహించాలని నిర్ణయించినట్లు దీని ద్వారా తెలియజేసారు. మండల స్థాయి ఆటలకు ఎంపికైన వారందరూ 2026 జనవరి 30వ తేదీ ఉదయం 9:00 గంటలలోపు మీ ఆన్‌లైన్ ఫారమ్‌తో పాటు మీకు సంబంధించిన లంచ్ బాక్స్‌తో పాటు కోదుమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపోర్ట్ చేయాల్సిందిగా అభ్యర్థించారు. ఎంపీడీవో చింతకాని

# ఎర్ర నాగులు సుశీల కి ఆర్థిక సాయం.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన క్రీ: శే: శ్రీ ఎర్ర నాగుల లక్ష్మయ్య కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో హటాస్మరణం చెందినారు శ్రీనన్న రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుడిపూడి రజినీకాంత్ వారి కుటుంబాన్ని పరామర్శించి శ్రీ ఎర్ర నాగుల లక్ష్మయ్య భార్యకు శ్రీ ఎర్ర నాగుల సుశీల కి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన చాపల మడుగు వీరబాబు సర్పంచ్. దంపతులు .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో తిరుమలాపురం గ్రామంలోని ఆర్. సి. ఎమ్ చర్చిలోని చాపలమడుగు శ్రీను నాగమ్మ దంపతుల చిన్న కుమారుడు నరేష్ –నాగరాణి పరిశుద్ధ వివాహం నాగులవంచ విచారణ గురువులు రఫెల్ ఫాదర్ జరిపించారు ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , సంఘ కాపరి బల్లి జయరాజ్, కుటుంబ సభ్యులు, బంధువులు, సంఘస్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన...

నంబూరు ఓంకార్ కార్తీక్



**తల్లాడ జనవరి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నంబూరి ఓంకార్ కార్తీక్ వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.
ఈ సందర్భంగా యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరు కార్తీక్ మాట్లాడుతూ... ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మన వైరా మున్సిపాలిటీలో తన కష్టసుఖాల్లో ఆపదలో మనం అన్న అని పిలిచిన వెంటనే పలికే వ్యక్తి నంబూరి కార్తీక్ అని అన్నారు. ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్న వంటి ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజలు నిజానికి అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని నంబూరి ఓంకార్ కార్తీక్ అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ,
గజ్జల భాస్కరరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

- రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ, చింతకాని మండలం:
నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థుల భవిష్యత్తుకు హానికరమని, దీనిని తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.దేశంలో నూతన విద్యా విధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయీకరణ దిశగా తీసుకెళ్తున్నారని ఆరోపించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఆర్ఎస్సెస్ అజెండా అమలుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, నియామకాల్లో పక్షపాత వైఖరి చూపుతోందని తెలిపారు. విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు, జీడీపీలో 6 శాతం నిధులు ఇవ్వకుండా నూతన విద్యా విధానం ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఫండ్ కట్స్, ఫెలోషిప్‌ల కొరత, ఖాళీల భర్తీ లేకపోవడం, ప్రజాస్వామ్య వాతావరణం లేకపోవడం వంటి సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ అంశాలను తొలగించడం, చరిత్ర వక్రీకరణకు పాల్పడటం ఆందోళనకరమని అన్నారు. పేదలకు ఉచిత విద్యకు ప్రాధాన్యం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల మీరా, మండల నాయకులు నవీన్ సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ కళాశాల కమిటీ 21 మంది సభ్యులతో ఎన్నికైంది.

## ఇందిరమ్మ ఇంటికి స్లాబ్ నీ ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ కమిటీ......



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతపండు మండలం చిన్నమండవ గ్రామంలో, రాష్ట్ర ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజాపాలనలో గౌరవ స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటికి స్లాబ్ నీ ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, వారితోపాటు నూతన వార్డ్ నెంబర్లు (5,8) గుండ్ల అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్–3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ క్లాసులు నిర్వహించాలి
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థ్యం ఫలితాలపై సమీక్షిస్తూ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యశాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.

ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం నుండి విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, ఇది పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు. రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ మెటీరియల్ లో పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది సాధన చేసే విధంగా

పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. జిల్లాలో ఉత్తమ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని, విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ లో యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు ఏ స్థాయిలో ఉన్నయో అప్ డేట్ చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల హాజరు శాతం పెంచాలని, పూర్తి హాజరు శాతంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనుమతి లేని గైర్హాజరును ఉపేక్షించేది లేదని కలెక్టర్ అన్నారు. వంద శాతం పాఠశాలల అసెస్మెంట్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఫిబ్రవరి నెల చాలా కీలకమని కలెక్టర్ అన్నారు. లక్ష్య సాధనకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు చొరవ చూపాలన్నారు. వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎం అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. 3వ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మీరు చేసే కృషితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారన్నారు. సమావేశ అనంతరం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు మంచి ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా అధికారులను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఇవో దీక్షారైనా, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది..

- కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య..మాజీ మంత్రి పువ్వాడ..
- బీఆర్ఎస్ అభ్యర్థులకు సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా పోరాడుతాం..పువ్వాడ



సికె న్యూస్ ప్రతినిధి :మధిర మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని వాటిని ఎండకట్టడానికి బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచి కాంగ్రెస్ ప్రభుత్వం శునకానందం పొందుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యనించారు. తెలంగాణ ఉద్యమం చేసి సాధించిన తెలంగాణాకు తొలి ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి ప్రజలను మభ్యపెట్టడానికి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో బిఆర్ఎస్ కు పెరుగుతున్న మద్దతు చూసి ఓర్చుకోలేక అక్రమ కేసులు బనాయించి సిట్ విచారణలను పేరుతో కాలం కడుపుతున్నారని దుయ్యభట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో ఎన్నడూ రాజకీయం చేయలేదు. నేను మంత్రిగా సమయంలో ఖమ్మం తరహాలో మధిరను అభివృద్ధి చేసాం. మనం చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు ప్రభుత్వం వారు చేసినట్టుగా ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు. నాట్లకు నాట్లకు వేసే రైతు భరోసా ఓట్లకు ఓట్లకు మధ్యలో వేస్తున్నారు. రైతు బందు రైతు రుణమాఫీకి శుభం పలికి తులం బంగారానికి తూట్లు పొడిచి పథకాలన్ని అటకేక్కించారని తెలిపారు.

# 2036 ఒలంపిక్స్ లో పతకాలే తెలంగాణ లక్ష్యం



లక్ష్యసాధన వైపు స్పోర్ట్స్ అథారిటీ కృషి
స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

సి కె న్యూస్ ప్రతినిధి2036 ఒలంపిక్స్ లో పతకాలే లక్ష్యంగా తెలంగాణ క్రీడా సమాజమంతా సిద్ధం కావాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కోరారు.

ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఐఓసీ మరియు అభినవ్ బింద్రా ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో జరిగిన ఒలంపిక్ వ్యాల్యూ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ాఎజ్యూ) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ 2036 ఒలంపిక్స్ లో పథకాలు సాధించాలి సాధించిన ప్రతి పథకం తెలంగాణ నుండే రావాలన్న ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి గారి ఆశయం సాధించడానికి తెలంగాణ యావత్ క్రీడా సమాజం సన్ షిప్ సంసిద్ధులు కావాలని ఆయన కోరారు.

ఒలంపిక్స్ లో పతకాలు సాధించడం అన్నది సులువైన విషయం కాదని దానికి ఎంతో మానసిక పరిణతి శారీరక శ్రమ అవసరమని మన రాష్ట్రంలో అటువంటి క్రీడా వాతావరణన్ని కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఇటువంటి కార్యక్రమాలలో ద్వారా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. లక్ష్యం సాధించాలన్న కృషి పట్టుదల శ్రమ ఉంటే క్రీడాకారులు అనుకున్నది సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎండి డాక్టర్ సోని బాలాదేవి మాట్లాడుతూ, ఒలంపిక్ వ్యాల్యూ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం
నిరంతరం జరిగే శిక్షణ ప్రక్రియని
ఇందు లో 97 సోషల్ వెల్ఫేర్ మైనార్టీ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ సంస్థలకు సంబంధించిన టీచర్లు పీఈటీలు " ట్రైనర్ ఆఫ్ ట్రైని ప్రోగ్రాం" లో పాల్గొంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో అభినవ్ బింద్రా ఫౌండేషన్ ట్రస్ట్ డైరెక్టర్ కరణ్, ట్రైనర్స్ సెబాస్టియన్, అమిత్, సిఫా స్పోర్ట్స్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్ రవితేజ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రత ల పరిరక్షణకై పటిష్ట చర్యలు

- గంజాయి పై ప్రత్యేక నిఘా
- యువతలో పరివర్తనకై పోలీస్ శాఖ ప్రత్యేక సదస్సులు
- వైరా ఏసిపి సారంగపాణి




సి కే న్యూస్ :అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల విషయమై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైరా ఏసిపి సాదుల సారంగపాణి తెలిపారు. గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న నామినేషన్ దాఖలు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆ ప్రాంతంలో పోలీస్ బందోబస్తును స్వయంగా ఆయన మధిర సీఐ దోమల రమేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఆయనకు స్టేషన్ ఎస్హెచ్ఓ ఎస్ఐలు ఇతర సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ను కలిసిన విలేకరులతో చిట్ చాట్ గా మాట్లాడుతూ మధిర టౌన్ రూరల్ సర్కిల్ అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నాయని దీని ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలు తరలించే అవకాశం తో పాటు రైల్వే కారిడార్ ద్వారా నేరస్తులు చోరీలకు నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని, దీనికై ప్రత్యేకంగా సరిహద్దుల వద్ద పట్టిష్టమైన నిఘా ను ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోలింగును ముమ్మరం చేస్ చేస్తున్నట్లు టలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అక్రమ కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్టమైన ప్రణాళికతో సిబ్బందిని వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మధిర ప్రాంతం చారిత్రాత్మకమైన ప్రాంతంగా ఉన్నదని గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడలు ఉన్నత విద్యల పట్ల అవగాహన కల్పించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే విధంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునే విధంగా పోలీస్ శాఖ ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను దూరం చేసే విధంగా గంజాయి రహిత సబ్ డివిజన్ గా నిలిపేందుకు కృషి చేస్తానని ఏసిపి సారంగపాణి తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ చేపడుతున్న విధి నిర్వహణ బాధ్యతలలో అన్ని వర్గాల ప్రజలు వారి దృష్టికి వచ్చిన నేరసంబంధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించి సహకరించాలని ఏసిపి కోరారు.

## చిన్నారి పవిత్రను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు



జనవరి 29...సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర అప్పయ్య, కళావతి దంపతుల మనవరాలు సుంకర వెంకట నరసింహారావు సంధ్య దంపతులు ఏకైక కుమార్తె పవిత్ర ఓణీల అలంకరణ వేడుక గురువారం మహాలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం మాజీ వి డి సి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మల్లారం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, పగడాల లచ్చిరెడ్డి వడ్డే రామారావు, లోకల్ కె.వి, కోసూరి రామారావు, కోసూరు నరసింహారావు, శీలంకి వెంకారావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ల ఘటం
- ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం
ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ధర ఆల్‌టైమ్ రికార్డ్.. 10 గ్రాములు ఏ రూ.1,78,850



గోల్డ్ లవర్స్‌కు ఊహించని షాక్ తగులుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో దేశీయంగా బంగారం ధరలు మునుపెన్నడూ లేని విధంగా భారీగా పెరిగి ఆల్ టైమ్ రికార్డుకు చేరాయి. తాజాగా హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇవాళ బంగారం ధర భారీగా పెరిగి ఆల్ టైమ్ రికార్డుకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.11,770 పెరిగి రూ.1,78,850కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.10,800 ఎగబాకి రూ.1,63,950 పలుకుతోంది. మరోవైపు కేజీ వెండి ధర రూ.4,25,000 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా4 గ్లోబల్ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5,500 డాలర్ల మార్కును దాటింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితి వల్ల ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఇక భారత్‌లో పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న తరుణంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. కేవలం బంగారం ధర మాత్రమే కాకుండా, అందుకు తోడు 3 శాతం జీఎస్టీ, షాపుల వారీగా తయారీ కూలి అదనంగా ఉండటంతో వినియోగదారులపై తీవ్ర భారం పడుతోంది.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి విలువ



అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ ప్రభావంతో భారత కరెన్సీ రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఇవాళ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 92 స్థాయిని తాకి చరిత్రలోనే సరికొత్త రికార్డు పతనాన్ని నమోదు చేసింది. భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ నిధులను భారీగా వెనక్కి తీసుకుంటున్నారు. కేవలం ఈ నెలలోనే రూ.వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 65-67 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. చమురు దిగుమతుల కోసం భారత్ ఎక్కువ డాలర్లను ఖర్చు చేయాల్సి రావడంతో రూపాయి విలువ పడిపోతోంది. దిగుమతిదారులు, బ్యాంకుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం, అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలోపేతం కావడం రూపాయి పతానానికి కారణం అయ్యాయి. రూపాయి పతనం కేవలం సామాన్యులపై కూడా ప్రభావం చూపనుంది. మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, విదేశీ యంత్రాల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇంధన ధరలపై ప్రభావంతో రవాణా ఖర్చులు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీసే అవకాశం ఉంది. అదేవిధంగా విదేశాల్లో చదువుకునే విద్యార్థులు చెల్లించే ఫీజులు భారం కానున్నాయి. అలాగే విదేశీ పర్యటనలు ప్లాన్ చేసే వారికి ఖర్చులు పెరగనున్నాయి.

## యూఎస్ ఫెడ్ కీలక నిర్ణయం..




ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశం ముగిసింది. 2026 సంవత్సరానికి సంబంధించి కీలక వడ్డీ రేట్లను మార్చకుండా యథాతథంగా కొనసాగించాలని ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ నిర్ణయించింది. గతేడాది చివరలో వరుసగా మూడు సార్లు రేట్లను తగ్గించిన ఫెడ్, ప్రస్తుతం బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 3.50 శాతం నుంచి నుండి 3.75 శాతంతో స్థిరంగా కొనసాగించింది. మెజారిటీ సభ్యులు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వడ్డీ రేట్లలో మార్పులు చేయకూడదని ఓటు వేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ మాట్లాడుతూ.. ఫెడ్ నిర్దేశించుకున్న 2 శాతం ద్రవ్యోల్బణ లక్ష్యం కంటే ప్రస్తుత గణాంకాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఇది పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు వేచి చూడాలని ఫెడ్ నిర్ణయించిందని అన్నారు. అమెరికా ఫెడ్ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపనుంది. రేట్ల తగ్గింపు లేకపోవడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లులు భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి నిధులను విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలపై ఒత్తడి పడనుంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోవడంతో అమెరికా కంపెనీలు తమ టెక్నాలజీ ఖర్చులను నియంత్రిండంతో మన ఐటీ కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపనుంది. ఇక బంగారం ధరలు స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మరోసారి రిలయన్స్ గ్రూప్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ

ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానికి చెందిన రిలయన్స్ గ్రూప్, దాని కంపెనీలపై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా తాజాగా ఈడీ 1,885 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్టు బుధవారం ప్రకటాలో వెల్లడించింది. తాజా చర్యలతో, ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ ఇప్పుడు సుమారు రూ. 12,000 కోట్లకు చేరింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ నివారణ చట్టం (పీఎంఎల్ఏ) కింద నాలుగు వేర్వేరు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈడీ ఓ ప్రకటనలో తెలిపింది. జప్తు చేసిన ఆస్తులలో బ్యాంక్ బ్యాలెన్స్, రిసీవబుల్స్, అన్‌క్యూటెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ వాటా, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, యెస్ బ్యాంక్ మోసంతో పాటు రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్‌కు సంబంధించిన ఆరోపణల కేసులలో ఈ జప్తులు జరిగాయి.

# భారతీయ వాహనాలపై 50 శాతం సుంకం విధించే యోచనలో దక్షిణాఫ్రికా



భారత్, చైనా నుంచి దిగుమతి చేసుకునే వాహనాలపై 50 శాతం వరకు సుంకాలను విధించే అంశాన్ని దక్షిణాఫ్రికా పరిశీలిస్తున్నట్లు సమాచారం. పెరుగుతున్న వాహనాల దిగుమతుల వల్ల స్థానిక ఆటో తయారీ పరిశ్రమపై పడుతున్న ప్రభావాన్ని నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ నిర్ణయం ఆ దేశ ట్రేడ్, ఇండస్ట్రీ, కాంపిటీషన్ డిపార్ట్‌మెంట్ సమీక్ష పరిధిలో ఉంది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, కీలక ఎగుమతి మార్కెట్లుగా ఉన్న భారత్, చైనా నుంచి వాహనాలను నిలువరించేలా మార్గాలను గుర్తించేందుకు ఒక అంతర్గత సమీక్ష జరిగింది. ఈ రెండు దేశాల నుంచి జరిగే దిగుమతులు దక్షిణాఫ్రికా వాహన పరిశ్రమ పోటీతత్వాన్ని దెబ్బతీస్తున్నాయని అక్కడి అధికారులు భావిస్తున్నారు. డిపార్ట్‌మెంట్ అధికారులు అత్యంత ప్రాధాన్యత కలిగిన దేశాలైన భారత్, చైనాకు సంబంధించి ప్రపంచ వాణిజ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా దిగుమతి సుంకాలను పరిశీలిస్తోంది. ఇటీవలి డేటా ప్రకారం, భారత్, చైనా దక్షిణాఫ్రికాకు రెండు అతిపెద్ద వాహన ఎగుమతిదారులుగా అవతరించాయి. 2024లో మొత్తం వాహన దిగుమతులలో భారత్ 53 శాతం, చైనా 22 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఈ స్థాయి దిగుమతుల వల్ల స్థానిక వాహన పరిశ్రమకు నష్టాలు ఎదురవుతాయని దక్షిణాఫ్రిక అభిప్రాయపడింది. అంతేకాకుండా, గత నాలుగేళ్ల కాలంలో చైనా నుంది ఆ దేశానికి ఎగుమతులు 368 శాతం, భారత్ నుంచి 135 శాతం పెరిగాయి. ఇది ఆ దేశ వాహన పరిశ్రమలో ఎంట్రీ-లెవెల్ విభాగంలో అత్యధిక పోటీ ఏర్పడింది. అందుకే పన్నుల ద్వారా భారత్, చైనా వాహనాల దిగుమతులని నియంత్రించి, స్థానిక పరిశ్రమను కాపాడుకోవాలని దక్షిణాఫ్రికా వెల్లడించింది.

# మానవతామూర్తి మహాత్మ గాంధీ

20వ శతాబ్దపు ప్రపంచ మేటి ఘనుల్లో ప్రముఖమైన మహాశక్తిగా నేటికీ నిలుస్తున్నారు మహాత్మాగాంధీ. భారతీయులకే కాకుండా నెల్సన్ మండేలా, లూథర్ కింగ్ జూనియర్ లాంటి అనేక విశ్వ విఖ్యాత నాయకులకు సహితం ప్రేరణగా నిలిచిన మోహన్‌దాస్ కమర్‌చంద్ గాంధీ జీవితం నేటికీ మానవాళికి దారి దీపంగా నిలుస్తున్నది. భారతీయ లాయర్, రాజకీయ నాయకులు, భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్త, సాహితీవేత్త, అతి సాధారణ జీవనశైలిని పరిచయం చేసిన మహా నేత అయిన గాంధీ అహింస అనే పదునైన ఆయుధాన్ని ప్రయోగించి బ్రిటీష్ పాలకుల గుండెల్లో దడ పుట్టించి భరతమాతకు స్వేచ్ఛను ప్రదానం చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిందనే సంతోషంతో పాటు దేశ విభజన గాయాలనతో బాధ పడుతున్న వేళ 30 జనవరి 1948న హిందుత్వవాది నాథురామ్ వినాయక్ గాడ్సె తూటాలకు తుది శ్వాస విడిచారు. మహాత్మాగాంధీ వర్ధంతి 30 జనవరి రోజున దేశవ్యాప్తంగా "అమర వీరుల దినం (మార్టిర్స్ డే)" లేదా "గాంధీ పుణ్య తిథి" లేదా "షహీది దివస్"గా పాటించడం ఆనవాయితీగా మారింది. గాంధీ పట్ల అభిమానంతో రవీంద్రనాథ్ టాగూర్ తొలిసారి "మహాత్మా" అని పిలవడంతో వారి పేరు మహాత్మాగాంధీ అని, "జాతి పిత"అని, ప్రేమతో "బాపు" అని నోరారా పిలుచుకునే గాంధీ జీవితం భరతమాత సేవకు అర్పించారు. అహింస, ఏకత, మానవీయత లాంటి సమోన్నత విలువలను మానవాళికి పరిచయం చేసిన అసమాన మానవతీమూర్తి మన బాపు. గుజరాత్ రాష్ట్ర పోర్బందర్ పట్టణంలో 02 అక్టోబర్ 1869న జన్మించిన మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ లండన్‌లో బారిస్టర్ పట్టాను పొంది 21 ఏండ్ల పాటు దక్షిణ ఆఫ్రికాలో గడిపారు. అక్కడ నెలకొన్న జాతి వివక్ష, అసమానతలను చూసిన చలించారు. దక్షిణ ఆఫ్రికా నుంచి 1915లో భారత్‌కు తిరిగి వచ్చి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూ ఆ ఉద్యమ స్వరూపాన్ని ఆసాంతం మార్చి వేసి బ్రిటీష్ తెల్ల దొరల గుండెల్లో ధడ పుట్టించారు. అహింస అనే అత్యంత పదునైన ఆయుధాన్ని ప్రయోగించి ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, వలస పాలకులతో చర్చలు జరుపుతూ, చివరకు బ్రిటీష్ పాలనకు అంతం చూపగలిగారు. సత్యం, అహింస, క్షమాగుణం, నిస్వార్థ సేవ, సానుకూల భావనలు, మానసిక దృఢత్వం, త్యాగం, సత్యాగ్రహాలను పునాదులుగా చేసుకొని ఉద్యమాగ్నికి ఆజ్యం పోశారు. తన జీవిత చరిత్రను "మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రుథ్" అనే ఆత్మకథను రాసి భవిష్యత్తు తరాలకు సన్మార్గం చూపుతున్నారు. విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, ఖాదీ ఉద్యమం, సహాయనిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా, దండి మార్చ్ లాంటి అనేక రకాలైన ఉద్యమాలను నడిపి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారు. క్రమశిక్షణ, శాంతి, సమానత్వం, నైతికత, మానవీయ విలువలను శాశ్వత ఆభరణాలు ధరించి జీవితాన్ని కొనసాగించిన గాంధీ మనకు నిత్య ప్రేరణగా నిలుస్తున్నారు. వారి ఆదర్శాల తరంగాలు భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచమంతటా వ్యాపించడం వాస్తవం, అనుసరణీయం. మానవీయ విలువ నిలువెత్తు రూపం మహాత్మాగాంధీ. చొక్కా తొడగడం వదిలి విలువల వస్త్రాలను ధరించి సాదాసీదా జీవితాన్ని మహోన్నతంగా గడిపిన గాంధీ ఐన్‌స్టీన్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త చేత మహోన్నతుడిగా కొనియాడబడడం హర్షదాయకం, ఆశ్చర్యకరం. గాంధీ చూపిన బాటలో నడుస్తూ, సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నిలుపుకుంటూ, విలువల పాటించి వ్యక్తిగతంగా ఎదుగుతూ, దేశాభివృద్ధికి సహకరిద్దాం, 'భారతమాతా కీ జై' అంటూ నినదిద్దాం.

# కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

కుష్టు వ్యాధి బారిన పడిన ప్రజల సంరక్షణ కోసం మహాత్మా గాంధీ చేసిన నిస్వార్థ ప్రయత్నాలు, పడిన శ్రమను గుర్తుగా ఆయన వర్ధంతి అయిన 30 జనవరిని కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా జరుపు కుంటారు. కుష్ఠ వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల సోకుతుంది. ఈ వ్యాధికి సకాలంలో చికిత్స చేయించు కోకపోతే అది పెరిగి చర్మానికి, నరాలకు, కాళ్లు, చేతులు, కళ్లకు హాని కలిగిస్తుంది. ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుంది. చాలా నెమ్మదిగా వ్యాధి లక్షణాలు బహిర్గత మవుతాయి. ప్రారంభ దశలో గుర్తించి మల్టీ డ్రగ్ థెరఫీ తీసుకుంటే వ్యాధి అంగ వైకల్యానికి దారి తీయదు. చికిత్స పూర్తయిన, చికిత్స తీసుకుంటున్న రోగుల్లో అంగవైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా సరిచేయవచ్చు. ఈ వ్యాధిని రెండు రకాలుగా గుర్తించి వాటికి వైద్యాన్ని అందిస్తారు. మొదటగా ఎంబీ (మల్టీ బ్యాచ్‌లరీ) అంటే మచ్చల సంఖ్య, స్పర్శ కోల్పోయిన వారికి ఏడాదిపాటు చికిత్స అందిస్తారు. రెండోది పీబీ (పాసి బ్యాచులరీ) ఇది కూడా మచ్చల సంఖ్య, స్పర్శ కోల్పోయిన వారికి ఆరు నెలలపాటు చికిత్స అందిస్తారు. 20శాతం మానవుడికి ఇది అంటువ్యాధి. ఈ వ్యాధి కేవలం బ్యాక్టీరియా ద్వారానే (దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు) మాత్రమే సోకుతుంది. ఈ వ్యాధి లక్షణాలు బయట పడటానికి 6 నెలల నుంచి 20ఏండ్ల సమయం పడుతుంది. ఈ సమయాన్ని ఇంక్‌పేషెంట్ పీరియడ్ అని అంటారు. వ్యాధి అభివృద్ధి లక్షణాలలో నరాల, శ్వాసనాళ, చర్మం, కళ్ళు క్షీణించడం ఉంటాయి, దీనివల్ల నొప్పి తెలుసుకునే సామర్థ్యం కోల్పోవడం, పునరావృత గాయాల కారణంగా అంత్య భాగాల పూర్తిగా దెబ్బతింటాయి. బలహీనత మరియు చూపు పేలవంగా ఉంటుంది. శరీరంపై పాలిపోయిన లేదా రాగి రంగు మచ్చలు, మచ్చలపై స్పర్శ లేక పోవడం , నొప్పి తెలియకుండా ఉండడం, పాదాలు, చేతులు, వేళ్ల తిమ్మిర్లు ఉన్నా, చర్మం దళసరిగా మారడం, చర్మం.. ముఖ్యంగా ముఖం నూనె రాసినట్లుగా నిగనిగలాడుతూ కనిపించడం ప్రధాన లక్షణాలు కనిపిస్తాయి. కుష్టు వ్యాధి వంశపారంపర్యం కాదు. ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చు, వయస్సు, లింగ భేదం లేదు. 1940లో కుష్టు వ్యాధి నివారణకు డప్సోన్ కనుగొనబడే వరకు కుష్టు వ్యాధి చికిత్స కోసం చౌల్మూగ్ర నూనెను వాడేవారు. 1970లో కుష్టు వ్యాధి నయంచేయడానికి రిఫాంపిసిన్, చలోఫజీమైన్ మరియు డప్సోన్ లతో కలసి ఉన్న బహుళ ఔషధ చికిత్స కనుగొన బడినప్పటికీ, 1982నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సుల మేరకు విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. 1995 నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రెండునుంచి మూడు మిలియన్ల మంది ఈ వ్యాధికి గురై, వికలాంగులుగా మారినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు పేర్కొంటు న్నాయి. గత రెండున్నర దశాబ్దాల కాలంలో సుమారు 15 మిలియన్ల మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసి వ్యాధిని తగ్గించారు. ముదిరిన స్థాయిలో ఉండే కుష్టు వ్యాధి గురించి ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా అనే రకాల అపోహలు ఉన్నాయి. వీటిని ఏజ్ ఓల్డ్ సోషల్ స్టిగ్మా అని కాని లెప్రసీ స్టిగ్మా అని కాని వ్యవహరిస్తుంటారు. ఈ స్టిగ్మా కారణంగానే బాధితులు తొలి దశలోనే స్వయంగా చికిత్సకు వైద్యుల వద్దకు రావడానికి జంకుతుంటారు. అందుకే ప్రజలలో కుష్టు వ్యాధిపై అవగాహన పెంపొందించాలి. వ్యాధి బారినపడ్డ వారికి అవసరమైన మేరకు సాధారణ మరియు ఉచిత చికిత్స అందించడానికి చర్యలు గైకొనాలి. వ్యాధి బారిన పడిన వ్యక్తికి చర్మంపై వచ్చే పుళ్ళు మరియు నరాల బలహీనత వల్ల భౌతిక లోపాల విషయంలో మానసిక ధైర్యం పెంపొందించడానికి కృషి చేయాలి. వ్యాధి బారిన పడిన వారందరికీ అవసరమైన శ్రద్ధ, చికిత్సతో పాటు పునరావాసం కల్పించే చర్యలు తీసుకోవాలి. కుష్టు వ్యాధి నివారణలో భారతదేశం విజయవంతమైన కృషి చేస్తున్నది. 1955లో జాతీయ కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమం, 1983లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం ప్రారంభించింది. 1983 నుండి దశల వారీగా బహుళ ఔషధ చికిత్స నిర్వహిస్తూ, 2005లో 10000 మంది జనాభాకు 0.95 మంది చొప్పున మాత్రమే ఉండేట్టుగా 31 డిసెంబర్ 2005 నాటికి కుష్టు వ్యాధి నివారణ జరిగింది. కుష్టు వ్యాధిని, 10000 మంది జనాభాకు ఒకరి వరకు తగ్గించడం ప్రపంచ వ్యాప్తంగా అంగీకరించారు. మార్చి 2011లో ప్రాబల్యం రేటు 10000 జనాభాకు నుంచి 0.69 వద్ద నిలిచింది. 2012 నుండి ప్రత్యేక చర్యలకు ప్రణాళిక చేపట్టడం జరిగింది.

# బడ్జెట్‌లో దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి పెట్టాలి



ప్రపంచం 'అత్యంత ప్రమాదకరమైన సందర్భం'లో ఉన్నందున, రాబోయే బడ్జెట్ భారత ఆర్థికవ్యవస్థను మరింత పటిష్టంగా, స్వయం సమృద్ధిగా మార్చేలా ఉండాలని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో వృద్ధిని వేగవంతం చేయడానికి దీర్ఘకాలిక ప్రణాళికతో అనుసంధానం చేయాలని రాజన్ సూచించారు. బుధవారం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. గతంలో దేశానికి పంచవర్ష ప్రణాళికలు ఉండేవి, అయినప్పటికీ దేశ బడ్జెట్ వాటితో సరిగ్గా అనుసంధానం కాలేదు. కాబట్టి ఈసారి 2026-27 కేంద్ర బడ్జెట్‌ను దీర్ఘకాలిక దార్శనికత, ప్రణాళికతో అనుసంధానం చేయాలని నేను భావిస్తున్నాను. ఒక ఆర్థికవ్యవస్థగా మరింత పటిష్టంగా, స్వయం సమృద్ధిగా మారాలి, అదే సమయంలో వేగంగా వృద్ధి చెందాలి, దానివల్ల ఇతర దేశాలన్నీ భారత్‌తో స్నేహం చేయాలనుకుంటాయి. దీనికి చాలా కృషి చేయాల్సి ఉంది, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే తదుపరి బడ్జెట్ మనల్ని ఆ దిశగా తీసుకువెళ్తుందని నేను ఆశిస్తున్నానని ఆయన వివరించారు. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి అస్థిరంగా మారిన భౌగోళిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక వృద్ధిని బలోపేతం చేయడానికి సంస్కరణ చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రఘురామ్ రాజన్ పైవ్యాఖ్యలు చేశారు. ప్రపంచంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థ రెండింటికీ ఇది 'అత్యంత ప్రమాదకరమైన సమయం' అని రాజన్ అన్నారు.

# యూరిక్ యాసిడ్ తగ్గించే బెస్ట్ ఫ్రూట్స్

ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. దీనిని హైప్ యూరిసెమియా అని కూడా అంటారు. దీని వలన కీళ్లు, మూత్రపిండ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. కొన్ని సార్లు ఇది చాలా ప్రమాదకరం కూడా కావచ్చు. అందుకే అధిక యూరిక్ యాసిడ్ సమస్య తగ్గిపోవాలి అంటే తప్పకుండా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంట. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లు తినడం వలన యూరిక్ యాసిడ్ అనేది కంట్రోల్ అవుతుందంట. సిట్రస్ ఫ్రూట్స్ : సిట్రస్ ఫ్రూట్స్ అంటే, నిమ్మకాయ, నారింజ వంటి పండ్లు. వీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇవి ఆరోగ్యానికి చాలా విధాలుగా మేలు చేస్తాయి. ముఖ్యంగా అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి రోజూ మీ డైట్‌లో వీటిని చేర్చుకోవడం వలన ఇవి మూత్ర పిండాల పనితీరును మెరుగు పరిచి, మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ విసర్జనను పెంచుతుంది. అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా మీ డైట్‌లో నిమ్మకాయను చేర్చుకోవాలంట.

బెర్రీస్ : బెర్రీస్‌లలో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, పాలీఫెనాల్స్ వంటివి పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా ప్రతి రోజరూ వీటిని తినడం వలన ఇది శరీరానికి తక్షణ శక్తిని అందించి రోగిరోధక శక్తిని పెంచుతాయి. అయితే అంతే కాకుండా ఇవి యూరిక్ యాసిడ్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయంట. బెర్రీలలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన ఇవి మూత్రపిండాల ద్వారా విషాన్ని బయటకు పంపి, శరీరానికి మేలు చేస్తాయి. అరటి పండ్లు : అరటి ఆరోగ్యానికి చేసే మేలు గురించి ఎంత చెప్పినా తక్కువే. వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అందువలన రోజుకు



ఒక అరటి పండు తినడం వలన ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను చాలా త్వరగా తగ్గిస్తుందంట. అంతేకాకుండా వాపులు, కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

పైనాపిల్ : పైనాపిల్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉండటమే కాకుండా, సహజ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అందువలన దీనిని తీసుకోవడం వలన ఇది కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగించి, మూత్రపిండాల ఆరోగ్యానికి దోహద పడుతుంది.

# ఎండు చేపలు ఇష్టంగా తింటున్నారా? ఈ నిజాలు తెలిస్తే షాక్ అవుతారు!



నాన్ వెజ్‌ప్రియులు చాలా మందికి చేపలంటే మరింత ఇష్టం..చేపలలో పచ్చివి, ఎండు చేపలు రెండు రకాలు తినేవారు కూడా చాలా మంది ఉంటారు. పచ్చి చేపలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో, ఎండు చేపలు కూడా ప్రయోజనకరం అంటున్నారు పోషకాహార నిపుణులు. వీటిలో అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. అయినప్పటికీ కొందరు మాత్రం వీటిని పొరపాటున కూడా తినకూడదని చెబుతున్నారు. చేపలను బాగా ఎండిబెట్టి అమ్ముతారు.. వీటిని ఎండు చేపలు అంటారు. వీటిని సాధారణంగా ఉప్పు కలిపి ఎండలో బాగా ఎండబెట్టి తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన చేపలు మార్కెట్లో కూడా అమ్ముతారు. ఇక వీటితో రకరకాల వంటకాలు తయారు చేసుకుంటారు ఫిష్ ప్రియులు. ఇలా చేపలను ఎండ బెట్టడం వల్ల వాటిల్లో ఉండే నీరు పోతుంది. కానీ, పోషకాలు మాత్రం అలాగే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఎండు చేపలు తింటే బ్రెయిన్ హెల్త్, కంటి చూపు, ఎముకల ఆరోగ్యం బాగుంటుంది. అయితే వీటిని అతిగా తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు చెబుతున్నారు. గుండె జబ్బులు ఉన్నావారు జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడేవారు, చర్మ సమస్యలు, మూత్రపిండాల సమస్యలు

ఉన్నవారు ఎండు చేప తినకూడదని నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా, రక్తపోటు, షుగర్ ఎక్కువగా ఉన్నవారు కూడా ఎండు చేపను తినకూడదని అంటున్నారు. చర్మ సమస్యలు లేదా అలెర్జీలు ఉన్నవారు కూడా ఎండు చేపను తినకూడదట. అలా తింటే దద్దుర్లు, దురద, పొక్కులు లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండు చేప తినేటప్పుడు మజ్జిగ, పెరుగు, ఆకుకూరలు లాంటి ఆహారాలను తినకూడదు. ఇది శరీరానికి హానికరం. కొన్నిసార్లు ఫుడ్ పాయిజన్ కూడా కావచ్చు. తలకు నూనె రాసుకుని స్నానం చేసే రోజున ఎండు చేప తినకూడదు. ముఖ్యంగా సైనస్ సమస్య, జలుబు, దగ్గు, ఆస్తమా సమస్య ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. తలకు నూనె రాసుకుని స్నానం చేసిన తర్వాత ఎండు చేప తింటే సమస్య మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# రాత్రి పడుకునే ముందు నీళ్లు తాగితే ఏమవుతుంది..?


నీరు జీవనాధారం.. ఇది మనందరికీ తెలిసిన సత్యం. రోజంతా తగినంత నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్యులు చెబుతుంటారు. అయితే రాత్రి పడుకునే ముందు గ్లాసుడు నీళు తాగడం వల్ల అద్భుత ప్రయోజనాలు ఉంటాయని కొందరు.. కాదు కాదు, అది నిద్రను చెడగొడుతుందని మరికొందరు వాదిస్తుంటారు. అసలు వాస్తవం ఏంటి? మానవ శరీరంలో నీరు ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో మనందరికీ తెలిసిందే. మన శరీరంలో దాదాపు 60 నుండి 70 శాతం వరకు నీరే ఉంటుంది. అందుకే రోజూ కనీసం 8 గ్లాసుల నీరు తాగాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రాత్రి పడుకునే ముందు నీరు తాగే విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ అలవాటు వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే నిద్రకు భంగం కలిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రాత్రి వేళ శరీరానికి సరైన మోతాదులో నీరు అందడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. రాత్రి పడుకునే ముందు నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరం తన ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి హైడ్రేషన్ అవసరం. నీరు తాగడం వల్ల శరీరం చల్లబడి, ప్రశాంతమైన నిద్రకు సహకరిస్తుంది. గోరువెచ్చని నీరు తాగడం వల్ల కండరాల నొప్పి తగ్గడమే కాకుండా, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. నిమ్మరసం కలిపిన నీరు తాగితే రోగనిరోధక శక్తి పెరిగి, చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ప్రయోజనాలు ఉన్నాయని చెప్పి, పడుకునే ముందు అతిగా నీరు తాగితే నోక్టోరియా అనే సమస్య వచ్చే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం వల్ల రాత్రిపూట పదే పదే మూత్ర



విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల గాఢ నిద్రకు భంగం కలుగుతుంది. సరైన నిద్ర లేకపోవడం వల్ల మరుసటి రోజు అలసట, తలనొప్పి, ఏకాగ్రత లోపించడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది గుండె ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపవచ్చు. నీరు తాగిన వెంటనే పడుకోవడం కంటే ఒక క్రమపద్ధతిని పాటించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. నిద్రపోవడానికి కనీసం 2 గంటల ముందే చివరిసారిగా నీరు తాగడం మంచిది.రాత్రి భోజనం చేసిన గంట తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది.పడుకునే ముందు దాహం వేస్తే గ్లాసుల కొద్దీ కాకుండా కేవలం కొన్ని గుక్కల నీరు మాత్రమే తాగాలి. హైడ్రేటెడ్‌గా ఉండటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది, కానీ అది మన నిద్రను పాడుచేయకూడదు. కాబట్టి పడుకునే ముందు సమయాన్ని బట్టి నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## అవిసె గింజలతో లాభాలెన్నో..?



అవిసె గింజలు.. కేవలం ఆహారపు పదార్థమే కాక, ఆరోగ్యానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయని ఆరోగ్య నిపుణులు కూడా పేర్కొంటున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో అవిసె గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచిస్తున్నారు. అవిసె గింజలు చిన్న గోధుమరంగు గింజల్లా ఉంటాయి.. కానీ వాటిలో పోషకాలు చాలా గొప్పగా ఉంటాయి. అవిసె గింజలు ఆహారంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరానికి అనేక విటమిన్లు, ప్రోటీన్లు అందించడంతోపాటు శక్తిని అందిస్తాయి. అంతేగాక, అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. అవిసె గింజలు.. కేవలం ఆహారపు పదార్థమే కాక, ఆరోగ్యానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయని ఆరోగ్య నిపుణులు కూడా పేర్కొంటున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో అవిసె గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచిస్తున్నారు. గుండెకు మేలు.. అవిసె గింజలలో ఉన్న ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు (౦౩౦) హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాల్లోని కొవ్వును తగ్గించి, రక్తప్రవాహాన్ని సులభతరం చేస్తాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు తగ్గిపోతాయి.రక్తనాళాల్లో లిపిడ్ స్థాయిల సమతుల్యం.. హృదయపోటు, అథెరోస్క్లెరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.. అవిసె గింజలు సెల్‌ఫైబర్ (పరిమితి, అణు ఫైబర్)లో ధనంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. అంతేగాక, కడుపు నొప్పి, కబ్జ్ సమస్యలను తగ్గిస్తాయి. ఆహారంలోని పాడైన ఫ్యాట్లు, చక్కెరలను శరీరంలో సమీకరించి నిల్వ చేసుకోవడాన్ని తగ్గిస్తాయి. మధుమేహం నియంత్రణ.. అవిసె గింజలలో ఘన ఫైబర్, లిగ్నాన్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ పెరుగుదలని తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు ఉపయోగకరంగా ఉంటాయి. కేన్సర్ నివారణ.. అవిసె గింజలలో ఉండే లిగ్నాన్లు అనేవి ఫైటోఎస్ట్రోజెన్స్‌గా పనిచేస్తాయి. ఇవి కొన్ని కేన్సర్ రకాల (మొదటి స్థానంలో ప్రొస్టేట్, స్తన కేన్సర్) యొక్క వృద్ధి అవకాశాలను తగ్గిస్తాయి.బరువు నియంత్రణ.. అవిసె గింజలు ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల పొట్ట పొడవుగా నిండినట్లు ఉంటుంది. తక్కువ కాలరీలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

## చాప కింద నీరులా కబలిస్తున్న సైలెంట్ కిల్లర్!

ఈ భూమిపై ఒత్తిడి లేని వారు ఉండటం సాధ్యమే? అనేంతగా ఇదీ మన జీవితాలను ఆక్రమించింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పని, కుటుంబ బాధ్యతలు వంటి వివిధ కారణాలు లోపలి నుంచి మనల్ని కుంగదీస్తూ ఉంటాయి. కానీ మీకు తెలుసా... మీరు అనుభవించే ఈ ఒత్తిడి మీకు తెలిసినా.. తెలియకపోయినా.. అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. నేటి కాలంలో స్ట్రెస్ జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతగా అంటే.. ఈ భూమిపై ఒత్తిడి లేని వారు ఉండటం సాధ్యమే? అనేంతగా ఇదీ మన జీవితాలను ఆక్రమించింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పని, కుటుంబ బాధ్యతలు వంటి వివిధ కారణాలు లోపలి నుంచి మనల్ని కుంగదీస్తూ ఉంటాయి. కానీ మీకు తెలుసా? మీరు అనుభవించే ఈ ఒత్తిడి మీకు తెలిసినా.. తెలియకపోయినా.. అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. అవును.. అతిగా ఆలోచించడం వల్ల జుట్టు రాలడం నుంచి గుండె జబ్బుల వరకు అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా ఒత్తిడికి నిరంతరం గురికావడం వల్ల మన శరీరంలో 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇవి విషం కంటే ప్రమాదకరమైనవి. గుండె, మెదడు, జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఆరోగ్యానికి హాని కలిగించే ఒత్తిడి వల్ల శరీరానికి ఏమి జరుగుతుందో? దానిని నివారించడానికి ఏమి చేయాలో? ఒత్తిడి పెరిగినప్పుడు, కార్టిసాల్, అడ్రినలిన్ అనే హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇది రక్తపోటుని పెంచుతుంది. గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.ఒత్తిడి వల్ల అసిడిటీ, మలబద్ధకం, జీర్ణవ్యవస్థ మందగిస్తుంది. కొంతమందికి ఆకలి తగ్గుతుంది. మరికొందరు అతిగా తిని బరువు పెరుగుతారు. స్త్రీలకు పీరియడ్స్ సమస్యలు ఎదురవుతాయి. పురుషులు హార్మోన్ల అసమతుల్యతను అనుభవించవచ్చు. ఇది వంధ్యత్వానికి కూడా దారితీస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఏకాగ్రత లేకపోవడం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటివి సంభవించవచ్చు. ఒత్తిడిని నివారించడానికి చిట్కాలు? ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం లేదా యోగా చేయాలి. ప్రతిరోజూ 7-8 గంటలు మంచి నిద్ర పోవాలి. సానుకూల మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి. అవసరమైతే చికిత్స కూడా తీసుకోవాలి.

## రక్తపోటు సరిగ్గానే చెక్ చేసుకుంటున్నారా?

రక్తపోటు తరచూ ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం నేటి కాలంలో సాధారణం అయిపోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. నేటి జీవన శైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ పలకిరిస్తున్నాయి. దీంతో తరచూ వీటిని ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం పరిపాటై పోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ విశాఖ ఖచ్చితమైన రీడింగ్ పొందడానికి అనుసరించే పద్ధతి గురించి చెబుతున్నారు. సాధారణంగా రక్తపోటును తనిఖీ చేసేటప్పుడు తెలిసో.. తెలియకో.. చేసే తప్పులు రీడింగ్‌ను ఎలా పెంచుతాయో లేదా తగ్గిస్తాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు. శారీరక శ్రమ లేదా భావోద్వేగ ఒత్తిడి తర్వాత వెంటనే రక్తపోటును కొలవడం సాధారణంగా అందరూ చేసే తప్పు. ఇది సిస్టోలిక్ రక్తపోటును తప్పుగా పెంచుతుంది. ఇటువంటి రీడింగ్‌లు వ్యక్తి వాస్తవ బేస్‌లైన్ స్థాయిలను వెల్లడించదు. బీపీ చెకప్ చేసుకునే ముందు ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం మంచిది. చెకప్ సమయంలో కూర్చునే తప్పుడు భంగిమ కూడా రీడింగ్‌ను ప్రభావితం చేస్తుంది. కాళ్ళు అడ్డంగా పెట్టుకుని, వేలాడిస్తూ.. తగినంత వీపు మద్దతు లేకుండా కూర్చున్నప్పుడు రక్తపోటు రీడింగ్‌లు 10 ఎఎఊఱ నుంచి 15 ఎఎఊఱ వరకు పెరుగుతాయి. రీడింగ్ సమయంలో వీపు భాగం కుదురుగా ఉంచాలి. రెండు పాదాలు నేలపై ఉంచాలనే విషయాలు నిర్ధారించుకోవాలి. ఇలా చేస్తే చెకప్ సక్రమంగా ఉంటుంది. చేయి వేలాడదీయడం లేదా సపోర్ట్ లేకుండా ఉండటం మరొక సాధారణ తప్పు. చేయి గుండె స్థాయి కంటే తక్కువగా ఉంచినట్లయితే తప్పుగా అధిక రక్తపోటు రీడింగ్ వస్తుంది. అదేవిధంగా చేయి చాలా ఎత్తుగా పైకి లేపినా తప్పుగా తక్కువ రీడింగ్ వస్తుంది.



రుహానీ శర్మ అప్రయత్నమైన దయ

# అన్నాదమ్ముళ్ల టార్గెట్ సేమ్.. ఉస్తాద్ కు లైన్ క్లియర్?



ఉస్తాద్ భగత్ సింగ్.. టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న ఆ సినిమా.. రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఇప్పటికే వారిద్దరూ కలిసి చేసిన గబ్బర్ సింగ్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. దీంతో ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ తో అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో సినిమాపై భారీ హోప్స్ కూడా పెట్టుకున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నారు. రీసెంట్ గా డబ్బింగ్ కూడా మొదలుపెట్టారు. దీంతో మరికొద్ది రోజుల్లో అన్ని పనులు పూర్తి అవ్వనున్నాయి. అయితే ఉస్తాద్.. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు మార్చి 27వ తేదీన విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆ రోజు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పెద్ది, నేచురల్ స్టార్ నాని ది ప్యారడైజ్ చిత్రాలు షెడ్యూల్ అయ్యాయి.కానీ ఆ రెండు సినిమాలు కూడా వాయిదా పడుతున్నట్లు సమాచారం. దీంతో అదే రోజు.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ థియేటర్స్ లో విడుదల అవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. త్వరలోనే మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేయనున్నారట. అయితే అదే నిజమైతే.. ఉస్తాద్ రిలీజ్ కు వారం ముందు ధురంధర్ 2, టాక్సిక్ సినిమాలు రిలీజ్ అవ్వనున్నాయి. ఆ రెండు సినిమాలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో ఉస్తాద్ కు కాస్త ఇబ్బంది అని అనుకోవచ్చు.కానీ పవన్ సినిమా రీజనల్ మార్కెట్ టార్గెట్ తో రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. దీంతో విడుదల విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదనే చెప్పాలి. రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకోగా.. అది కూడా రీజనల్ మూవీ అన్న విషయం తెలిసిందే. దీంతో అన్న సేమ్ టార్గెట్ తో హిట్ కొట్టగా.. తమ్ముడు కూడా కొట్టేలా కనిపిస్తున్నారు.ఇక ఉస్తాద్ విషయానికొస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్స్ గా నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్.. మరోసారి పోలీస్ ఆఫీసర్ గా సందడి చేయనున్నారు. అయితే ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన గ్లింప్సెస్, సాంగ్స్ ఆకట్టుకుంటున్నాయి.ఇప్పుడు మూవీ నుంచి మరో సాంగ్ వచ్చేందుకు సిద్ధంగా ఉంది. రీసెంట్ గా డైరెక్టర్ అనిల్ రావిపూడికి చిరంజీవి కారును గిఫ్ట్ ఇవ్వగా.. ఆ కారు వేసుకొస్తే ఉస్తాద్ లోని కొత్త పాటను ప్లే చేసుకుంటూ డ్రైవ్ కు వెళ్దామని హరీష్ ఇన్ డైరెక్ట్ గా పోస్ట్ పెడుతూ.. మరో సాంగ్ రానుందని చెప్పారు. ఏదేమైనా ఉస్తాద్ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.



# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?



టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు.

ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు.వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాధ్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు.అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.

సన్‌లైట్ ఎల్లో చీరలో ఆకాంక్ష పూరి అప్రయత్నంగా సొగసును ప్రసరిస్తుంది